# మద్రాసీలుగా ప్రసిద్ధికెక్కాల్సిందేనా మనం?




# తెలుగు వారెక్కడ?

కృష్ణప్రియ

ఏషియన్ ఇంపోర్టర్సు తరుపున ఏజంటుగానూ, డిజైనరుగానూ సెప్టెంబరు 23 వ తేదీని అక్బరు హోటలు ఎగ్జిబిషన్‌లో గ్రీన్ కార్డు చేత పుచ్చుకుని తిరుగుతున్న నాకు —

ఆ మర్నాడు అశోకా హోటల్లో ప్రారంభించ బోయే బొంబాయి (అసోసియేషన్సు) వారి ఎగ్జిబిషన్ ఎలావుండబోతుందో — తెనుగువారి స్టాల్సు యెలా అలంకరిస్తారోనన్న కుతూహలంతో—మనసు పరి పరి విధాల పోతోంది.

లాంఛనప్రాయంగా అశోకాలో ఎగ్జిబిషన్ ప్రారంభించారు. హేంబర్సు దిగుమతిదారునితో కలిసి మొదటగా తమిళనాడువారి దుకాణంలో ప్రవేశించి వారి దగ్గరున్న "తయారు దుస్తుల్ని" వాటికి ఉపయోగించే నేతబట్టల ముక్కల్ని వ్యాపార దృష్టితో చూస్తూండగా —

వారు తమిళదేశంలో స్థిరపడిపోయిన తెనుగు నాయుడులని, వారి దగ్గరున్న మచ్చు బట్టలన్నీ కొవ్వూరులో తయారవుతాయనీ విని నేనాశ్చర్య పోలేదు. కాని, విదేశాల్లో విస్తారంగా వాడబడుతున్న అరవై ప్లస్ నలభై పదుగు పేకలతో తయారించబడే ఈ బట్టల గొప్ప పేరు మాత్రం

"మెడ్రాస్ చెక్—మెడ్రాస్ కాటన్ — మెడ్రాస్ గాడా" ఇవే పేర్లు ప్రపంచమంతా. "మరి అగ్గి పెట్టెల్లో ఆరు గజాల చీరలు మడిచిపెట్టిన ఆంధ్రులెక్కడ ?"

ఆంధ్ర టెక్స్‌టైల్స్‌లో ప్రవేశించిన నాకు చాలా సంతోషమయింది. అతి సుందరమైన నేత పనిలో అందాల రంగుల్లో డిజైనర్ల ఆలోచనలకి రూపం నింపే టెక్స్‌టైల్సు చూసి తమిళనాడువారి స్టాల్లో కలిగిన మనస్తాపం మాయమయింది.

నా కుతూహలాన్నీ, నన్నూ పరిశీలించిన ఎ. పి. టెక్స్‌టైల్ ఎక్స్‌పోర్ట్సు మేనేజింగ్ డైరక్టరుగారు సరళమైన తెలుగు భాషలో పలకరించి—నేను తెనుగువారమ్మాయినేనని నిర్ధారణ చేసుకుని — మరింత విపులంగా శాంపిల్సు — వాటి ధరలు — ఎగుమతి విధానాలు వివరించారు. ఈ శ్రద్ధ ప్రతి ఒక్కరు చూపితే — మన ఆంధ్రులకు మారుపేర్లు పెట్టుకుని ప్రగతి సాధించే దుర్గతి పట్టదేమో.

ఈ ఆంధ్ర టెక్స్‌టైల్ చాలావరకు తమిళ్‌నాడు చెట్టియార్లు (వీరు చాలావరకు సిసలైన తెనుగువారు) చీరాల, కొవ్వూరు, నారాయణపేట్, ఇంకా నాకు తెలియని ఊళ్ళవి కొనేసి, మెడ్రాసులో పాతరవేసి యెంచక్కా ఢిల్లీ, బొంబేలకి ఎఫ్. ఒ. బి. చేస్తున్నారు. ఇంతెందుకు? నేను డిజైన్ చేసిచ్చి వాటికి ఆర్డర్సు దొరికేక, ఎక్స్‌పోర్టర్సు నాదగ్గరకి వచ్చి —

"మీరు మెడ్రాసువారుకదా (ఇది కూడా తెచ్చుకున్న పేరే మరి) మంచి సప్లయరు పేరు చెప్పండి వాళ్లకి ఆర్డరిచ్చి, బట్ట కొంటాము" అంటారు.

ఇరవైవేల చొక్కాలకి ఆర్డరు గనుక వుంటే దాదాపు నలభైఐదువేల మీటర్ల బట్ట కొంటారన్న మాట. ఇలా లెక్కపెట్టుకుంటూ చూస్తే — పేరూ, వూరూ లేకుండా మన ఆంధ్ర నుంచి తయారయే బట్టనే మెడ్రాసు వర్తకుల దగ్గర్నుంచి కొంటున్నారు ఢిల్లీ వర్తకులు. నా ద్వారా కొన్ని లక్షల మీటర్లు కొంటూవుంటారు వీళ్ళు.

ఆరోజు వరకు మన ఆంధ్రులింత చక్కని బట్ట తయారు చేస్తున్నారని తెలిసిందుకు సిగ్గుపడ్డాను.

ఆ రోజు "కాక్‌టైల్ పార్టీ" ఎగుమతి దార్లు, దిగుమతిదార్లు హాయిగా కాలం గడిపేందుకు చక్కని సమయం. నాతోటూకు జర్మన్‌బయ్యరూ, నేను వివిధ ప్రాంతాల నేత పనుల గురించి మాట్లాడుతూ బార్ దగ్గరకి చేరాము. బయ్యరు గారు విస్కీ కలుపుకుంటూంటే, నా కళ్లు యాపిల్ జూస్ సీసాలకోసం గాలిస్తున్నప్పుడు...

"హలో కృష్ణా!" అన్న తెనుగు వాక్యాలకి వెనక్కి తిరిగి చూసేను రావుగారు! వీరు బొంబాయిలో ఒక పెద్ద ఎక్స్‌పోర్టు కంపెనీలో ఒకప్పుడు మేనేజరు (ఇప్పుడు షేరుదారు.) వీరికి, నాకు హేంబర్సులోనే పరిచయం వీరు నూరుపాళ్ళ ఆంధ్రులు. ఉదయంనుంచి నా మనసులో అణిగివున్న బాధ బెలూన్లా పగిలిపోయింది. విస్కీలో ఐసుముక్కలు వేసి పెట్టి రావుగార్ని మాటల్లోకి లాగటానికి ప్రయత్నించేను.

"రావుగారూ! మన ఆంధ్రా స్టాల్ చూసేరు కదూ ?"

చూశానన్నట్లు తలూపారాయన.


"దాన్లో బట్టల నాణ్యాన్ని — అందాన్ని చూసేరా ?"

"ఆహా !"

"చాలా బాగున్నాయి కదండీ ?"

ఈసారి తప్పనిసరి అన్నట్లు తల మాత్రం ఊపేడాయన.

"మీదగ్గర చాలా ఆర్డర్సున్నాయి కదా! ఎక్కువయిన ఆర్డర్సుని ఆంధ్రా ఎక్స్‌పోర్టర్సుకి (లెటర్ ఆఫ్ క్రెడిట్) ట్రాన్స్‌ఫర్ చెయ్యండి!



మీ పిల్లలకు అవసరం పుష్టికరమైన ఆహారం
మీ పైర్లకు అవసరం
విజయ్
మీ పిల్లలు ధృఢంగానూ, ఆరోగ్యంగానూ వుండాలంటే పుష్టికరమైన ఆహారం అవసరం. అలాగే మీ పంటలు బాగా పండి, మంచిలాభాల నివ్వాలంటే నత్రజని, భాస్వరం, పొటాష్‌లను సరియైన పాళ్లలో మీ పైర్లకు అందజేయాలి.
మిగతా పంటల్లాగా చెఱకుకుకూడా పై మూడు పోషకపదార్థాలు సరియైన పాళ్లలో వేసినట్లయితే దిగుబడులు పెరిగి మంచిలాభాలు చేకూరుతాయని పరిశోధనా ఫలితాలు ఋజువుచేస్తున్నాయి. నత్రజని లభింపజేసే యూరియా మాత్రమే పైర్లకువేస్తే సరిపోదా అని కొందరు భావించవచ్చు. చెఱకుకు యూరియా మాత్రమే వేసినట్లయితే:
* వ్రేళ్లు సరిగా పెరగక గడలు క్రిందకు పడిపోయి, ఎండిపోవటంవల్ల రసం దిగుబడి బాగా తగ్గిపోతుంది.
* నాణ్యమైన బెల్లం/చక్కెఱ తయారవదు.
* భూసారం క్రమేణా తగ్గిపోయి, పంట దిగుబడులు నానాటికి క్షీణించిపోతాయి.
కనుక నత్రజనితోపాటు, భాస్వరం, పొటాష్‌లను చేర్చినట్లయితే కొంచెం ఎక్కువగా గాలివీచినా చెఱకుగడలు పడిపోవు, త్వరగా కాపుకు వస్తుంది; మేలురకపు బెల్లం/చక్కెఱ తయారవుతుంది. అంతే కాకుండా మొక్కలు నీటి ఎద్దడిని, చీడపీడల తాకిడిని తట్టుకోగలుగుతాయి. విజయ్ 17-17-17 కాంప్లెక్స్‌లో చెఱకు పంటకు అవసరమైనట్లుగా నత్రజని, భాస్వరం, పొటాష్‌లు సరియైన పాళ్లలో వున్నాయి. దీనిని దుక్కిలో వేయండి. పైరు మీద చల్లటానికి అనువైంది విజయ్ యూరియా. సిఫార్సుచేసిన విధంగా విజయ్ ఎరువుల్ని వాడి లాభాలను ఇనుమడింపజేసుకోండి.
విజయ్ ఎరువులను వాడండి — అధికలాభాలను పొందండి.
ఇంకా వివరాలు కావాలంటే ఈ క్రింది వారిని సంప్రదించండి.
ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతినగర్,
హైదరాబాద్ - 500 028
VIJAY
विजय
VIJAY
विजय
VIJAY
MADRAS FERTILIZERS
MFL.1398

## తెనుగువారెక్కడ?

మీరు మ్రెడాను నుంచి కొనేబదులు మన ఆంధ్రుల దగ్గర్నుంచే కొనండి.'' అన్నాను ఆత్రంగా, ఆవేదనగా.

రావుగారి నోటి దగ్గరకు పోబోయే విస్కీ గ్లాసు మధ్యలోనే ఆగిపోయింది. నా మొహంలోకి ఒక సెకను రెప్పలార్పకుండా చూసి, మరుక్షణం పొట్ట చెక్కలయేలా నవ్వటం మొదలుపెట్టేడు. అతని నవ్వు చూసి తెల్లబోయి — చిన్నబోయిన నన్ను చూసి ఏమిటో తెలుసుకోవాలన్నట్లు దగ్గర చేరేరు మరో యిద్దరు. జర్మను బయ్యరు — నేను చెప్పి నవ్వించిన జోక్ ఏమిటో చెప్పమని ఇంగ్లీషులో సతాయిస్తున్నాడు.

నవ్వు నాపుకుని, చేతిలో గ్లాసెత్తి గడగడా తాగేసి ... నాదగ్గరగా వచ్చి, భుజంతట్టి మరీ చెప్పేరు రావుగారు.

''ఆంధ్రా అమ్మాయిగారూ! మన టెక్సుటైల్సు వారి శాంపిల్సు అట్టవెనక ఏమని రాసేరంటే — మాసానికి నాలుగువేల మీటర్లు సప్లయి చెయ్యగలమని. అది చదివిన ఇంపోర్టరు చచ్చినా ఆర్డరివ్వడు. ఇక ఇండియాలోవున్న మాట కదూ! మాసానికి నాలుగువేల మీటర్లు మనవాళ్ళ దగ్గర కొని ... మిగిలిన ''ఇరవై ఒక్క వెయ్యికి'' తమిళ్‌నాడు పరుగెట్టటం సాధ్యం కాదు మరి! తమరుకూడా యీ లైన్లో నాలుగేళ్ళు తల పండినవారే కదా. ఏమంటారు మేడమ్!''

అలా అనేసి నాదగ్గర్నుంచి కాస్త దూరంగా ఎక్స్పోర్టర్ల గుంపులో కలిసిపోయేరు రావుగారు.

అలా ఆయనవయిపే చూస్తూ నిలబడిపోయేను. దూరంగా నీలిరంగు పరుచుకున్న కాంతిలో ... ప్రేమానందంగారూ, వారి పక్కన ఆంధ్రా టెక్స్టైల్సు తాలూకు డైరక్టరు బండార్కరు గారూ నిల్చివున్నారు. డైరక్టరుగారు తెనుగువారు కాదు.

''ఎలాగైన తెలంగాణాలో — సోమరితనాన్ని పోగొట్టి, యీ వృత్తి తెలిసినవారికి జీవనోపాధి కల్పించాలమ్మా! మీరు గనక సహకరిస్తే...'' అంటూ తెలుగు పేదలకోసం ఆరాటపడే ప్రేమానంద్‌గారి మాటలు చెవుల్లో గింగురు మంటూంటే చేతిలో వున్న యాపిల్ జూస్ గ్లాసు క్రిందపడింది.

''వాట్ హేపెన్డు కృష్ణా!' అంటూ జర్మను బయ్యరు గాభరాగా అడుగుతుంటే కృష్ణానది నీటిపాయల్లా జారుతున్నవనుకుంటాను నా కన్నీళ్ళు.

''హల్లో మేడమ్!'' అంటూ ఒక బట్టల వర్తకుని పలకరింపులో దొర్లే మలయాళ యాసతో యీ లోకంలో పడ్డాను.

''కేరళా (కన్ననూర్) క్రేప్ — మెడ్రాస్ చెక్'' అంటూ ఎగబడే విదేశీయులకు నేను కేవలం మదరాసీ డిజైనరుగా కనపడటం, పిలిపించుకోబడటం అలవాటే. అయినా నేను తెలుగుగడ్డలో పుట్టేను. నాకు తెలుగు తప్ప ఏ భాషా రాదు (చదువుకోలేదు.) నూటికి కోటికి — తెలుగువారి కోసం (పేదలకి చెయ్యూత నివ్వాలని) ఆరాటపడే ''ప్రేమానందులు'' నాకసలు కనిపించరు. పేరాశగా పది దేశాల్లో — పది పరగణాల్లో నా తెనుగుతనాన్ని గుర్తించాలనుకునే నన్ను చూసి తెనుగువారే నవ్వితే?

కాని, నేను — నేను యింకా మదరాసీగా పిలవబడుతున్నాను.

## మగదిక్కు

(24 వ పేజీ తరువాయి)

''బాగా చెప్పావు! ఈ మూఢాచారం అనేవాళ్లే ఒక ఆంజనేయోపాసకు డున్నాడనుకో, అతనికి పిలక వున్నదనుకో, అతడు మహిమలు కూడా చూపిస్తాడనుకో, అమాంతంగా కాళ్లమీద పడిపోయి, పాదోదకం కూడా త్రాగుతారు. అప్పుడు పిలక అడ్డం రాకపోగా, అది విశేషం అవుతుంది ''

''సురేఖగారూ! మీరు తెగించి వారి దగ్గఱకు వెళ్ళిపోవాల్సింది.''

''ఆ పని చేయలేకపోయాననే రోజూ ఏడుస్తూ వుంటాను. మావారు ఆ అవమానం జరిగిన తర్వాత, అత్తవారింటికి రావడం మానివేసి, రెండు మూడు పర్యాయాలు జాబులయితే వ్రాసారు నన్ను పంపమని. మా నాన్న లక్ష్యపెట్టక ''ఎప్పుడో అప్పుడు రాక ఏం చేస్తాడు? పెళ్ళాం కావలసినవాడు మహచక్కగా వస్తాడు.'' అన్నాడు. మా అమ్మ ''బంగారంలాంటి పిల్లను తీసుకువెళ్ళి శ్రీనాధుడు ఎగతాళిచేసిన బాక్‌వర్డ్ ఏరియాలో చూస్తూ చూస్తూ పారవేయలేం'' అంది.

''మీ నాన్నకు తగ్గదేనే, మీ అమ్మకూడా!''

''మూరుఖలమ్మా! పరమమూరుఖలు! ఎక్కడ మొగుడుంటే అక్కడ పెళ్ళాం వుండాలనే చిన్న విషయం తెలియనివాళ్ళను ఏమని అనాలి? నా కర్మకొద్దీ, వాళ్ళ కళ్ళు మూసుకుపోయి, భవిష్యత్తును గూర్చి ఆలోచించడం మానివేశారని అనాలి. లేదా అనుకోవాలి. నా కప్పటికి కొంత యింగ్లీషు వచ్చు. నన్ను యింకా చదివించాలని నాన్న వుద్దేశం. పిల్లను పంపేది లేదనీ, పెళ్ళాం కావలసినవాడయితే, వచ్చి యిక్కడే వుండమనీ మావారికి మా నాన్న జాబు వ్రాశారు. సిగ తరిగిన చోటుకు వారు వస్తారా? సిగ తరగడం అనేది మనలో తిట్టుక్రింద కూడా లెక్కకదా! చూసి చూసి, వారు మళ్ళీ పెళ్లి చేసేసుకున్నారు.''

''ఘోరం!''

''ఎవరిది ఘోరకృత్యం? మా పుట్టింటి వారిది ఘోరకృత్యం. వారిని బానిసనుగా చేసుకోవాలని చూశారు. కుక్కకాటుకు చెప్పుదెబ్బ— అన్నట్లు ఆత్మగౌరవం వున్నవారు కనుక వారికి తగిన పని వారు చేసి ఊరుకున్నారు. మన విషయం వదలి, విచారిస్తే మావారు చేసిన పనిలో తప్పు నాకేమీ కన్పించడంలేదు. ఇందులో నేను నష్టపడ్డాను. పుట్టింటివారిని ఎదిరించలేకపోవడం తప్ప, నేను చేసిన తప్పుకూడా ఏమీ లేదు.''

''నిజం.''

''మెట్రిక్ పూర్తిచేసి ట్రయినింగ్ అయాను. మా నాన్నగారి ఆర్థిక పరిస్థితి తారుమారయింది. గుంటూరు నుంచి కుటుంబం అంతా విజయవాడ వచ్చేసింది. నాకు వుద్యోగం యిప్పించారు ''ముద్ద కావాలిగా!'' అందుకని వుద్యోగం చేస్తున్నాను. వారు రెండవ వివాహం చేసుకొనివుండకుండా వుంటే, తెగించి వారి దగ్గరకు వెళ్ళి, ఆ ఇంట్లో దాసీగా నయినా పడివుండేదాన్ని కాని, చచ్చినా వుద్యోగం చేసేదాన్ని కాదు. వారు పెళ్లి చేసుకున్నా వెళ్లవచ్చును కాని, వారి సుఖానికి భంగం కలుగవచ్చు ననీ, రెండవభార్య ఉసూరుమంటుందనీ వెళ్లలేదు.''

''రెండవ సంబంధానికేమయినా పిల్లలా?''

'పెళ్లి చేసుకునేదే అందుకు కదా! అవన్నీ మామూలే. ఉండే వుంటారు! దురదృష్టవంతురాలను నేనుకాని, వారికే లోపం వుండదు, ఆమెకూ లోపం వుండదు, ఆ అదృష్టంలో. నాకేమీ వివరాలు తెలియవు.అసలువారితోసంబంధమేతెగిపోయిందికదా!'

''ఇల్లాంటి సందర్భాలలో, ఇద్దరినీ ఏలుకున్న వాళ్ళు వున్నారని మా నాన్నగారు చెబుతూ వుంటారు. అల్లా జరిగినా బాగుండును!''

''నిజమేకాని, అది అంతతేలిక కాదమ్మా! మగవాడు ఏదో తొందరపడి రెండవ పెళ్లి చేసుకుంటే, ఊళ్ళోవాళ్ళు నలుగురూ ఇది తగదనిచెబితే, ఏదో ఒక పరిష్కార మార్గంగా మొదటి భార్యను కూడా ఏలుకోవడం వుంది'' సురేఖకు దుఃఖం ఆగలేదు.

''నా విషయం వేరుకదా! నేనే ఆయనను వదలివేసినట్లు అయిందికదా! మా పుట్టింటివారి చర్యను నేను ఆమోదించినట్లేకదా! ఇన్నేళ్లతర్వాత వారి ముఖం ఏమని చూడగలను?'' అని ఏడ్చింది.

''కష్టమే.''

''ఇంత అగ్నిపర్వతాన్ని లోపల ఇముడ్చుకొని, గతిలేక, వుద్యోగం చేస్తున్నానమ్మా, సరోజనమ్మా!'' అంటూ గడియారంవంక చూసింది.

'చాలాప్రొద్దుపోయింది. వెళ్లివస్తాను. మిమ్మల్ని ఆత్మీయులుగా భావించుకునినాహృదయాన్నివిప్పాను.'

సరోజిని కళ్లు చెమర్చినై.

వీధిగేటుదాకా సురేఖను సాగనంపి, తాను వచ్చి మంచంమీద కూలబడి ఇల్లా అనుకుంది:

''పెద్దవాళ్లను కాదనడం మంచిపని కాదు. కాని భగవంతుడు వారికి సద్బుద్ధిని ప్రసాదించాలి. సురేఖ తల్లిదండ్రులు ఆమె జీవితాన్ని తమ మూరఖత్వానికి బలిపెట్టారు.

సురేఖ తెగించి భర్తతో అత్తవారింటికి వెళ్లి పోయివుంటే ఎంతయినా బాగుండేది! కాని తనను పెంచి పెద్దదానిని చేసి, పెళ్లి చేసి, చదువు చెప్పించిన తల్లిదండ్రులను ధిక్కరించలేకపోయింది.

ఒకప్రక్క తల్లిదండ్రులూ, వేరొకప్రక్క భర్తా, ఈ రెండు పక్షములలో ఎటు మొగ్గాలి?అని ఆలోచిస్తే భర్తవంకనే మొగ్గాలి—అని తేలుతుంది.

అతని మార్గం ధర్మయుక్తంగా కూడా కన్పిస్తోంది. పెళ్లి అయి కూడా ఆమె వయస్సు ఎంతో వృధా అయిపోయింది. నా వయస్సు పెళ్లి కాక వృధా అయిపోతోంది. ఈ సమాన లక్షణం వుండడంచేతనే ఇద్దరూ దగ్గరవారమయామేమో! తండ్రి, అన్నలూ సురేఖను కడుపులో పెట్టుకున్నారు — ఆమెకు ఒంటరితనం బాధ అట్టే కనపడనీయకుండా. ఇది 'గుడ్డిలో మెల్ల' ఇంతలో శేషయ్య వచ్చాడు.

[ఇంకా వుంది]